SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 176 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | మంగళవారం 06-10-2026

ఎన్నికలపై నటుడు ప్రకాశ్‌రాజ్ మాటలు వింటే నవ్వు వస్తోంది



- కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నేతలు ఓటు చోరీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు.
- కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఎన్నికలు రద్దు చేయాలని ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నేతలు ఓటు చోరీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఎన్నికలు రద్దు చేయాలని ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే మిగతా 2లో

- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ చేతుల మీదుగా శ్రీకారం
- రూ. 30,156 కోట్లతో రాష్ట్రవ్యాప్త తాగునీటి పథకం
- 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు లక్ష్యం
- గండికోట నుంచి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు నీరు
- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో 'అమరజీవి జలధార' పథకం
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 90 లక్షల కుటుంబాలకు కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- రాయలసీమను హార్టికల్చర్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని హామీ
- ప్రొద్దుటూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి ఇక్కడి నుంచే పొద్దుపొడుపు అవుతుందని అన్నారు.

వివేకా హత్య, లిక్కర్ స్కామ్‌పై సమాధానం

చెప్పే ధైర్యం ఉందా?

ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్ 2.0 పనులు ప్రారంభం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ దశ, దిశ మార్చడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రొద్దుటూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి మిగతా 2లో

'రాయలసీమ ద్రోహి చంద్రబాబు'



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమకు చేసిందేమీ లేదని, ఒకవేళ చేసిందేమైనా ఉంటే బహిరంగంగా చెప్పాలని వైఎస్సార్‌సీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు.
- 40 ఏళ్లుగా చూస్తే రాయలసీమ ప్రజలను చంద్రబాబు మోసం చేస్తూనే ఉన్నారని రాచమల్ల విమర్శించారు.

ప్రొద్దుటూరు(వైఎస్సార్ కడప జిల్లా): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమకు చేసిందేమీ లేదని, ఒకవేళ చేసిందేమైనా ఉంటే బహిరంగంగా చెప్పాలని మిగతా 2లో

భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్ధత ఏర్పడింది

- భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు
- ప్రస్తుతం వాణిజ్యం భారత్‌కే అనుకూలంగా ఉందని వెల్లడి
- వాణిజ్య లోటును తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోందని వ్యాఖ్య



భారత్, అమెరికాల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వాణిజ్య ఒప్పంద చర్చలు దాదాపుగా తుది దశకు చేరుకున్నప్పటికీ, ప్రస్తుతం అవి ప్రతిష్టంభనలో ఉన్నట్లు కనిపిస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మిగతా 2లో


ఈజీ వే లేదా హార్డ్ వే.. ఇరాన్‌కు ట్రంప్ స్వీట్ వార్నింగ్

- ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ఇరాన్‌పై త్వరలోనే కీలక నిర్ణయం తీసుకుంటానని ప్రకటించిన ట్రంప్.. టెహ్రాన్ ముందు రెండు మార్గాలే ఉన్నాయని హెచ్చరించారు.



ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై త్వరలోనే కీలక నిర్ణయం తీసుకుంటానని ప్రకటించిన ట్రంప్.. టెహ్రాన్ ముందు రెండు మార్గాలే ఉన్నాయని హెచ్చరించారు. అవి.. 'ఈజీ వే.. లేదా హార్డ్ వే' అంటూ మిగతా 2లో

2029 నాటికి 4-స్టార్.. ప్రభుత్వ స్కూళ్లపై మంత్రి లోకేశ్ సమీక్ష



- ఏడాదిలోగా వన్-స్టార్ స్కూళ్లను టూ-స్టార్‌గా మార్చాలని ఆదేశం
- 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 4-స్టార్ సదుపాయాల కల్పన లక్ష్యం
- ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ విషయంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా చేరుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. మిగతా 2లో

- ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల ద పనుల్లో వేగం పెంచాలి
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పాఠశాలలు, హాస్టళ్లు, ఆస్పత్రులు తనిఖీ చేయాలి
- సీఎంవో అధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.
- నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆస్పత్రుల పనులను వేగవంతం చేయడంతోపాటు, అవి అందుబాటులోకి వచ్చే నాటికి వైద్యులు, వైద్య సిబ్బంది, అత్యాధునిక పరికరాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు.
- సీఎంవో అధికారులతో నిర్వహించిన సమీక్షలో విద్య, వైద్యం, సీజనల్ వ్యాధులు, తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 ఏర్పాట్లపై సీఎం చర్చించారు.
- ల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణ పనుల పురోగతిని సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఆస్పత్రులు పూర్తయ్యేలోపే సిబ్బంది

సిద్ధంగా ఉండాలి

అత్యాధునిక పరికరాలు ముందుగానే సమకూర్చాలి



రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆస్పత్రుల పనులను వేగవంతం చేయడంతోపాటు, అవి అందుబాటులోకి వచ్చే నాటికి వైద్యులు, వైద్య సిబ్బంది, అత్యాధునిక పరికరాలు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు .సీఎంవో అధికారులతో నిర్వహించిన సమీక్షలో విద్య, వైద్యం, సీజనల్ వ్యాధులు, తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 ఏర్పాట్లపై సీఎం చర్చించారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణ పనుల పురోగతిని సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఆస్పత్రుల నిర్మాణం పూర్తయిన తర్వాత వైద్య సేవలు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టడంలో ఆలస్యం జరగకూడదని ఆదేశించారు. ఇందుకోసం ఆయా ఆస్పత్రుల్లో మిగతా 2లో

ఖర్గే వ్యాఖ్యలు ప్రజల విచక్షణను అవమానించడమే



- దేశంలో జరిగిన ఎన్నికలన్నీ బూటకమని, వాటిని రద్దు చేయాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన ప్రకటన దేశ పౌరుల విచక్షణను అవమానించడమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు.
- వ్యవస్థలను బలహీనపరచి తద్వారా దేశ సమగ్రతకు భంగం కలిగించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

దేశంలో జరిగిన ఎన్నికలన్నీ బూటకమని, వాటిని రద్దు చేయాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన ప్రకటన దేశ పౌరుల విచక్షణను అవమానించడమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. వ్యవస్థలను బలహీనపరచి తద్వారా దేశ సమగ్రతకు భంగం కలిగించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మిగతా 2లో

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో 'స్థితప్రజ్ఞుడు' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి

- వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్, టెక్నోక్రాట్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస వర్మ రచించిన 'స్థితప్రజ్ఞుడు' పుస్తకాన్ని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు.
- మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ రాజకీయ జీవనయానం, ఆయన రాజకీయ ప్రస్థానంలోని వివిధ ఘట్టాలు, నాయకత్వ లక్షణాలను సమగ్రంగా సంకలనం చేస్తూ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస వర్మ ఈ పుస్తకాన్ని రచించారు.



వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్, టెక్నోక్రాట్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస వర్మ రచించిన 'స్థితప్రజ్ఞుడు' పుస్తకాన్ని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ రాజకీయ జీవనయానం, ఆయన రాజకీయ ప్రస్థానంలోని వివిధ ఘట్టాలు, నాయకత్వ లక్షణాలను మిగతా 2లో

రామప్ప సమీపంలో ఓపెన్‌కాస్ట్.. ఆపకుంటే ఉద్యమమే



రామప్పను కాపాడేందుకు పెద్దఎత్తున ఉద్యమిస్తాం: కేటీఆర్

ప్రఖ్యాత దేవాలయం రామప్పకు సమీపంలో ఓపెన్ కాస్ట్ గని ఏర్పాటు చేయడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆలయం పరిసరాల్లో బొగ్గుగని ప్రతిపాదన వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు.

ప్రఖ్యాత దేవాలయం రామప్పకు సమీపంలో ఓపెన్ కాస్ట్ గని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

పులివెందుల, అరకులోనూ వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నాం

- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార పథకానికి శ్రీకారం
- గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను నిర్వీర్యం చేసిందని తీవ్ర విమర్శ
- ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు, ప్రజాభివృద్ధి ప్రభుత్వమని స్పష్టీకరణ



"యుద్ధం వచ్చినప్పుడు, హద్దులు దాటినప్పుడు నా గొంతు ఎలా ఉంటుందో మీకు తెలుసు. కానీ ఇది శాంతి సమయం. ప్రజలకు అభివృద్ధి చేయాల్సిన సమయం. అందుకే రాయలసీమ పౌరుషానికి తగిన స్పీచ్ మాట్లాడట్లేదు. మిగతా 2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com

భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్తబ్దత ఏర్పడింది

ఇరు దేశాల మధ్య వాణిజ్యం ప్రస్తుతం భారత్‌కు అనుకూలంగా ఉండటంతో, ఆ లోటును తగ్గించుకోవడానికి అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోందని ఆమె వెల్లడించారు.సోమవారం ఢిల్లీలో నిర్వహించిన 'మ్యూనిచ్ లీడర్స్ మీటింగ్ 2026'లో ఆమె మాట్లాడారు. "వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాలు పట్టుదలగా చర్చలు జరిపాయి. ప్రస్తుతం ఇచ్చిపుచ్చుకునే ధోరణికి అతీతంగా చర్చలను ముందుకు తీసుకెళ్లడం కష్టతరంగా మారింది" అని ఆమె అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, ఈ చర్చలను మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశాలను ఇరుపక్షాలు అన్వేషించవచ్చని సూచించారు.భారత్‌తో వాణిజ్యం వల్ల తమకు ఏళ్లుగా నష్టం జరుగుతోందన్న అమెరికా ఆందోళన ఈ చర్చల్లో స్పష్టంగా ప్రతిబింబిస్తోందని ఆమె తెలిపారు. ఫిబ్రవరి 2026లో ప్రకటించిన మధ్యంతర వాణిజ్య ఒప్పంద ముసాయిదా ప్రాతిపదికన ఈ చర్చలు కొనసాగుతున్నాయి.ఇదే క్రమంలో భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని ఆమె ఒక విజయవంతమైన ఉదాహరణగా పేర్కొన్నారు. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ అభివర్ణించినట్లుగా ఇది 'తల్లి లాంటి ఒప్పందం' అని ఆమె కొనియాడారు. ఈ ఒప్పందంలో భాగంగా భారత్ 92.5 శాతం టారిఫ్ లైన్లను, 97 శాతం వాణిజ్య విలువను అందుబాటులోకి తెస్తే, ఈయూ తన వైపు నుంచి 97 శాతం టారిఫ్ లైన్లను, 99 శాతం వాణిజ్య విలువను విముక్తం చేసిందని ఆమె వివరించారు.

ఈజీ వే లేదా హార్డ్ వే.. ఇరాన్‌కు ట్రంప్ స్వీట్ వార్నింగ్

తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ఇప్పటికే తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్న ఆయన.. అమెరికా తదుపరి చర్య ఏంటనేది త్వరలోనే తేలుస్తానన్నారు. అయితే, తాను తీసుకోబోయే నిర్ణయం సైనిక చర్యా, దౌత్యపరమైన చర్యా అన్నదానిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.వైట్‌హౌస్ నుంచి ఒహియోకు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్‌పై తమ తదుపరి వ్యూహాన్ని ఖరారు చేస్తున్నట్లు చెప్పారు. ఇరాన్ ఇప్పటికే ధ్వంసమైంది. ఇప్పుడు అది సులభమైన మార్గమా.. కఠినమైన మార్గమా అన్నదే ప్రశ్న అన్న ఆయన వ్యాఖ్యలు పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలకు దారితీశాయి. ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యం సాధించే ప్రయత్నాలను దాదాపు విరమించుకుంటోందని కూడా ట్రంప్ పేర్కొన్నారు. అలాగే, అమెరికా మిత్రదేశాలకు చెందిన లక్ష్యాలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. అదే సమయంలో కొత్త ఘర్షణను నివారించేందుకు ఇరాన్ దౌత్య ప్రయత్నాలు కొనసాగిస్తోంది.ట్రంప్ తాజా వ్యాఖ్యలకు ముందు అమెరికా అత్యున్నత జాతీయ భద్రతా అధికారులు క్యాంప్ డేవిడ్‌లో రహస్య సమావేశం నిర్వహించారు. ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, దౌత్య చర్చలు, అవసరమైతే తిరిగి భారీ సైనిక చర్య చేపట్టే అవకాశాలపై ఈ భేటీలో చర్చించినట్లు౷ఇఅశీం తెలిపింది. యెమెన్‌లో సౌదీ అరేబియా-హౌతీ ఘర్షణలపై అమెరికా విధానంపైనా చర్చ జరిగినట్లు సమాచారం. దౌత్యపరమైన చర్చలు ప్రతిష్ఠంభనలో ఉన్న సమయంలోనే ఈ సమావేశం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. చర్చల ద్వారా పరిష్కారం లభించకపోతే ఇరాన్‌పై అమెరికా మళ్లీ పెద్దఎత్తున సైనిక చర్యకు దిగే అవకాశాలను ట్రంప్ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి.మరోవైపు అమెరికా మళ్లీ భారీ స్థాయిలో దాడులు ప్రారంభిస్తే గతంలో కంటే మరింత విస్తృతంగా, తీవ్రంగా ప్రతిదాడి చేసేందుకు ఇరాన్ సిద్ధమవుతున్నట్లు రాయిటర్స్ వెల్లడించింది. ఇరాన్ సైనిక కమాండర్లు అమెరికాకు సంబంధించిన లక్ష్యాలతో పాటు.. అమెరికా సైనిక చర్యలకు మద్దతు ఇచ్చే దేశాలు, మధ్యప్రాచ్యం వెలుపల ఉన్న కొన్ని ప్రాంతాలను కూడా లక్ష్యాలుగా పరిగణిస్తున్నట్లు సమాచారం.

2029 నాటికి 4-స్టార్.. ప్రభుత్వ స్కూళ్లపై మంత్రి లోకేశ్ సమీక్ష

ఏడాదిలోగా రాష్ట్రంలోని వన్-స్టార్ పాఠశాలలన్నింటినీ టూ-స్టార్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే, ప్రస్తుత విద్యా సంవత్సరంలోగా జీరో-స్టార్ రేటింగ్ ఉన్న పాఠశాలలన్నింటినీ కనీసం వన్-స్టార్ స్థాయికి చేర్చాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను 4-స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, కనీసం వెయ్యి పాఠశాలలను 5-స్టార్ స్థాయికి చేర్చేలా పటిష్ఠ ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 "లీప్ స్కూళ్లను" అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు.ప్రస్తుతం రాష్ట్రంలో 1,685 వన్-స్టార్... 15,618 టూ-స్టార్... 19,099 త్రీ-స్టార్... 7,172 ఫోర్-స్టార్ పాఠశాలలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పురోగతిపై డీఈవోలు, ఎంఈవోలు, సీఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించాలని లోకేశ్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 7 వేల హైస్కూళ్లలో పూర్తిస్థాయిలో కంప్యూటర్ ల్యాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అకడమిక్ సంస్కరణలు పూర్తయినందున, ఇకపై అధికారులు, ఉపాధ్యాయులు పూర్తిగా అభ్యసన ఫలితాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) ద్వారా ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ స్కీమ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. నిరుద్యోగ యువతను "నైపుణ్యం పోర్టల్" పరిధిలోకి తీసుకువచ్చి, ఏఐ సాంకేతికత ద్వారా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించాలన్నారు. సీడాప్, ఓంక్యాప్‌ల ద్వారా జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణనిచ్చి, విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఖర్గే వ్యాఖ్యలు ప్రజల విచక్షణను అవమానించడమే

రాహుల్‌గాంధీ, ప్రకాశ్‌రాజ్ లాంటి వారు రాజ్యాంగబద్ధమైన సంస్థలపై ప్రజలకున్న విశ్వాసాన్ని దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు.'ప్రధాని పదవి కేవలం నెహ్రూ-గాంధీ కుటుంబానికి మాత్రమే సొంతమనే రాచరికపు అహంకారంతో ఉన్న కాం గ్రెస్ పార్టీ, ఒక చాయ్‌వాలా వరసగా మూడోసారి ప్రధాని కావడాన్ని జీర్ణించుకోలేకపోతోంది. వరస ఓటములను తట్టుకోలేక ప్రజాతీర్పును అవమానిస్తోంది' అని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సర్'పై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణల్లో నిజంలేదని రాంచందర్‌రావు అన్నారు. ఈ ప్రక్రియను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమే నిర్వహిస్తోందన్న విషయాన్ని గుర్తించాలని కాంగట?స్రకు సూచించారు. దమ్ముంటే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఎన్నికల్లో గెలవాలని కాంగట?స్రకు బీజేపీ ఎంపీ డీకే అరుణ సవాల్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎ?సలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని మండిపడ్డారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో ఓటమిభయంతోనే కాంగ్రెస్ నేతలు ఎన్నిక జరగకుండా పిటిషన్ వేయించారని ఆరోపించారు.

ఎన్నికలపై నటుడు ప్రకాశ్‌రాజ్ మాటలు వింటే నవ్వు వస్తోంది

రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలపై నమ్మకం పోయేలాగా వారు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.ఈరోజు (సోమవారం) ఢిల్లీలో మీడియాతో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ ,ఇండియా కూటమి నేతలు ఆయా ఎన్నికల్లో ఓటములతో గుణపాఠం నేర్చుకోవడం లేదని అన్నారు. విశ్వాసనీయత లేని వారిని తీసుకువచ్చి కాంగ్రెస్ అగ్రనేతలు మాట్లాడిస్తున్నారని ఆగ్రహించారు. ఎన్నికల గురించి నటుడు ప్రకాశ్‌రాజ్ చెప్పే మాటలు వింటే నవ్వు వస్తోందని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కారణంగానే భారతీయులకు గౌరవం దక్కుతుందని ఉద్ఘాటించారు.మల్లికార్జున ఖర్గే ఎన్నికల గురించి మాట్లాడుతున్నారని.. కేరళం, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లో వారు గెలిచారని.. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని మంత్రి సత్యకుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికల ప్రక్రియ గురించి తెలిసిన వారు ఇలా మాట్లాడరని చెప్పుకొచ్చారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్‌వోలు, ప్రభుత్వ అధికారులు ఉంటారని ప్రస్తావించారు. అలాంటప్పుడు ఎన్నికల్లో అవకతవకలు ఎలా జరుగుతాయని నిలదీశారు. కాంగ్రెస్ నేతలు అసత్య వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. 1950 నుంచి 'సర్' ప్రక్రియ జరుగుతోందని.. అది ఒక నిరంతర ప్రక్రియ అని వివరించారు.పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు భారీగా పాల్గొన్నారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ ఎలక్షన్‌లో 92.47 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని ప్రస్తావించారు. ఎన్నికల అధికారిపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారని ప్రశ్నించారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరపాలని అంటున్నారని.. టెక్నాలజీ ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తుంటే కాంగ్రెస్ నేతలకు నచ్చడం లేదని మండిపడ్డారు. 13 కోట్ల మంది ఓట్లు తొలగించారని ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని.. అంతమంది ఓట్లను తొలగించలేదని స్పష్టం చేశారు. ఫామ్- 6లో ఒక్క మార్పు కూడా జరగలేదని.. తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎన్నికల అధికారుల మధ్య అభిప్రాయ భేదాలు లేవని.. ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తేల్చిచెప్పారు.

'రాయలసీమ ద్రోహి చంద్రబాబు'

వైఎస్సార్‌సీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. 40 ఏళ్లుగా చూస్తే రాయలసీమ ప్రజలను చంద్రబాబు మోసం చేస్తూనే ఉన్నారని రాచమల్లు విమర్శించారు. రాయలసీమకు చంద్రబాబు ఏం చేశారో చెప్పాలన్నారు. రాయలసీమ ప్రజలు అంటే చంద్రబాబుకు కోపం అని,. రాయలసీమ ద్రోహి చంద్రబాబు అంటూ అభివర్ణించారు.రాయలసీమ ప్రజలకు చంద్రబాబు హరికథలు మాత్రమే చెబుతారంటూ ఎద్దేవా చేశారు. 'వ్యవసాయం దండగ అని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. రాయలసీమకు చంద్రబాబు చేసేందేమీ లేదు. 40 ఏళ్లుగా ఇదే జరుగుతూ వస్తుంది. ఏవో హరికథలు మాత్రమే రాయలసీమ ప్రజలకు చెబుతారు చంద్రబాబు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే రాయలసీమ అభివృద్ధి చెందింది. రాయలసీమకు మంచి చేసింది వైఎస్సార్, వైఎస్ జగన్‌లు మాత్రమే. వైఎస్సార్‌సీపీ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో 38 లక్షల 74 వేల కుళాయి కనెక్షన్లు ఇచ్చాం. వైఎస్సార్‌సీపీ హయాంలో చేపట్టిన జల్ జీవన్ కార్యక్రమాన్ని కేంద్రం ప్రశంసించింది.రూ. 700 కోట్లతో ఉద్దానానికి వైఎస్ జగన్ సురక్షిత మంచి నీరు ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ హయాంలో తాళ్లరామాపురంలో అనేక అభివృద్ధి పనులు చేశాం' అని స్పష్టం చేశారు. చంద్రబాబు జీవితం మొత్తం కుట్రలేనని రాచమల్లు మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాయలసీమలో 125 నుంచి 150 మందిని హత్యలు జరిగాయి. కూటమి అధికారంలోకి వచ్చాక కర్నూలు జిల్లా 29 హత్యలు చేశారు. అనంతపురంలో 42 మందిని వెన్నుపోటు పార్టీ నేతలు హత్య చేశారు.శ్రీసత్యసాయి జిల్లాలో 54 మందిని హత్య చేశారు' అని పేర్కొన్నారు.

ఆస్పత్రులు పూర్తయ్యేలోపే సిబ్బంది సిద్ధంగా ఉండాలి

అవసరమయ్యే వైద్యులు, నర్సులు, పారామెడికల్, ఇతర సిబ్బంది సంఖ్యను ముందుగానే గుర్తించాలన్నారు. సిబ్బంది నియామక ప్రక్రియ ను ఇప్పటి నుంచే ప్రారంభించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని సీఎం ఆదేశించారు. అలాగే ఆస్పత్రులకు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలను ముందుగానే కొనుగోలు చేయాలని చెప్పారు. నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని విభాగాల్లో అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాలి

జిల్లా కలెక్టర్లు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. కలెక్టర్లతోపాటు సంబంధిత అధికారులు ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు, ప్రభుత్వ ఆస్పత్రులను తప్పనిసరిగా సందర్శించాలని స్పష్టంచేశారు. ప్రజలు, విద్యార్థులు, రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేలా అధికారులు పనిచేయాలన్నారు. ప్రతి జిల్లాలో పాఠశాలలు, హాస్టళ్లు, ఆస్పత్రుల పరిస్థితిపై వారానికోసారి సమీక్ష నిర్వహించాలని సీఎం ఆదేశించారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల నియంత్రణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను వెంటనే చేపట్టి, విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని ఆదేశించారు. డిసెంబర్‌లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 ఏర్పాట్లపైనా సమావేశంలో చర్చించారు. సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు శాఖలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలని చెప్పారు. ఏర్పాట్లను త్వరలోనే తాను స్వయంగా పరిశీలిస్తానన్నారు. సమావేశంలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పులిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. "క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు" అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో ఈరోజు (శనివారం) వీజ౯ణలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నిర్మాణంలోని ప్రధాన ఆస్పత్రులపై సీఎం ఆరా తీశారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు.వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను ముందుగానే గుర్తించాలని సీఎం సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలును వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఆయా ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి అన్ని వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను అధికారులు తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. జిల్లాల్లోని ఆస్పత్రులనూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైన చోట ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వివేకా హత్య, లిక్కర్ స్కామ్‌పై సమాధానం చెప్పే ధైర్యం ఉందా?

ఇక్కడి నుంచే పొద్దుపొడుపు అవుతుందని అన్నారు. ఈ సభ వేదికగా రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్ 2.0) పథకానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 90 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తూ, పలు కీలక అంశాలపై ప్రతిపక్ష నేతకు సవాల్ విసిరారు.

గ్రామీణ తాగునీటి కష్టాలకు 'అమరజీవి జలధార'తో చెక్

సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ రోజు ప్రొద్దుటూరులో ఈ బృహత్కార్యక్రమాన్ని ప్రారంభించాం. తెలుగు జాతి కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి స్ఫూర్తితో ఈ పథకానికి 'అమరజీవి జలధార' అని పేరు పెట్టాం. నీళ్లు తాగిన ప్రతిసారీ ఆయన త్యాగం గుర్తుకురావాలి. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 3 కోట్ల 30 లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. మహిళల నీటి కష్టాలు తీరడంతో పాటు వారి శ్రమ, సమయం, ఖర్చు ఆదా అవుతాయి" అని వివరించారు. గత ప్రభుత్వం కేంద్రం నిధులను సద్వినియోగం చేసుకోలేకపోయిందని, ఇతర రాష్ట్రాలు వేల కోట్లు వినియోగించుకుంటే, గొడ్డలి పార్టీ కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు.

రాయలసీమ దశ మార్చేస్తాం.. రత్నాల సీమగా తీర్చిదిద్దుతాం

రాయలసీమ అభివృద్ధిపై తనకున్న దార్శనికతను వివరిస్తూ, "ఒకప్పుడు కరువు సీమ, రాళ్ల సీమగా పిలిచిన ఈ ప్రాంతాన్ని రత్నాల సీమగా, దేశంలోనే అగ్రగామిగా నిలబెడతాం. మదనపల్లెలో లక్ష కోట్ల రూపాయలతో ప్రపంచానికి ఒక హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసే కార్యక్రమానికి ఇప్పటికే శ్రీకారం చుట్టాం. రెండేళ్లలో రూ.24,000 కోట్లు ఖర్చు చేశాం. గొడ్డలి పార్టీ ఐదేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే. తేడా మీరే గమనించండి" అని అన్నారు."రాయలసీమలో కేవలం హార్టికల్చర్ మాత్రమే కాదు, రాబోయే రెండేళ్లలో నెలకు రెండు శాటిలైట్లను ఇక్కడి నుంచే ప్రయోగించేలా స్పేస్ టెక్నాలజీ, పుట్టపర్తి నుంచి శత్రుదేశాల గుండెల్లో వణుకు పుట్టించే ఐదో తరం ఫైటర్ జెట్‌లను తయారు చేసే ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, స్టీల్, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి ఎన్నో పరిశ్రమలు రానున్నాయి. ఒకప్పుడు స్వర్ణగిరిగా పిలిపించుకున్న జొన్నగిరిలో మళ్లీ బంగారు గనులు వచ్చాయి. రాయలసీమ సత్తా ఇది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయి. బుల్లెట్ రైళ్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ తయారీ పరిశ్రమ కూడా ఇక్కడికే వస్తుంది. ఈ ప్రాంత యువత బుల్లెట్‌లా దూసుకుపోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

పవన్ కల్యాణ్ నాయకత్వంలో పల్లెల ప్రగతి

కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పనితీరును చంద్రబాబు ప్రశంసించారు. "నా మిత్రుడు పవన్ కల్యాణ్ గ్రామీణాభివృద్ధికి కొత్త రూటు వేశారు. మరెక్కడా లేని విధంగా పవన్ కల్యాణ్ రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 గ్రామాల్లో గ్రామసభలు పెట్టించారు. ఆయన నాయకత్వంలో రెండున్నర దశాబ్దాల తర్వాత 10 వేల మందికి పైగా ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాం. పంచాయతీలకు రూ.4,136 కోట్ల నిధులు విడుదల చేయించాం. లక్షకు పైగా పంట కుంటలు, గోకులాలు ఏర్పాటు చేశారు. ఆయన నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కోసం ఐదేళ్లలో రూ.1.30 లక్షల కోట్లు ఖర్చు చేయబోతున్నాం" అని ప్రకటించారు.

గొడ్డలి పార్టీకి సూటి ప్రశ్నలు.. ధైర్యం ఉంటే సమాధానం చెప్పాలి

ఈ క్రమంలో గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. "ఈ కడప గడ్డ, ప్రొద్దుటూరు నుంచే సవాల్ విసురుతున్నా. వివేకానంద రెడ్డి హత్య కేసులో వాస్తవాలు బయటకు వచ్చాయి. అంతిమ లబ్ధిదారు ఎవరో తేలిపోయింది. రూ.40 కోట్ల సుపారీ గుట్టు విప్పింది. దీనిపై సమాధానం చెప్పే ధైర్యం ఉందా? లిక్కర్ స్కామ్‌లో వేల కోట్లు దోచిన అంతిమ లబ్ధిదారు కూడా నువ్వేనని అన్ని వేళ్లూ నీ వైపే చూపిస్తున్నాయి. సమాధానం చెప్పగలవా?" అని నిలదీశారు"ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు చేసి యువత జీవితాలతో ఆడుకున్నారు. ఇసుకను దోచుకున్నారు. మేము అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక విధానం తెచ్చాం. మద్యం ధరల విషయంలోనూ పారదర్శకంగా ఉన్నాం. కానీ, వాళ్లు నేరాలు చేసి, ఆ నెపాన్ని ఎదుటివారిపై రుద్దడమే పనిగా పెట్టుకున్నారు. అదే వారి డీఎన్ఏ. వారికి అభివృద్ధి సిద్ధాంతం కాదు, కుట్రలు, హింసా రాజకీయాలే వారి సిద్ధాంతం" అని దుయ్యబట్టారు.

ప్రొద్దుటూరుకు వరాలు.. స్థానిక సమస్యలకు పరిష్కారం

స్థానిక ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కోరిక మేరకు ప్రొద్దుటూరు అభివృద్ధికి పలు వరాలు ప్రకటించారు. డ్రైనేజీల నిర్మాణం కోసం రూ.35 కోట్లు, కొర్రపాడు రోడ్డు విస్తరణకు రూ.8 కోట్లు తక్షణమే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ మార్కెట్ రీమోడలింగ్ పనులను త్వరలోనే పరిష్కరిస్తామని, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీల భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాజోలి, అలగనూరు రిజర్వాయర్ల పనులను కూడా పూర్తి చేసి సాగునీటి సమస్యను తీరుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.చివరగా, ప్రజల మద్దతును కోరుతూ, "కేంద్రంలో మోడీ గారి నాయకత్వంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలనతో డబుల్ ఇంజన్ సర్కార్ బుల్లెట్ వేగంతో దూసుకెళ్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే, ట్రిపుల్ ఇంజన్ సర్కార్ వస్తుంది. అప్పుడు అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. కుట్ర రాజకీయాలను తిప్పికొట్టి, అభివృద్ధికి పట్టం కట్టండి," అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో 'స్థితప్రజ్ఞుడు' పుస్తకావిష్కరణ

సమగ్రంగా సంకలనం చేస్తూ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస వర్మ ఈ పుస్తకాన్ని రచించారు.ఈ సందర్భంగా శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, శ్రీ వైయస్ జగన్ రాజకీయ ప్రస్థానాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి 'స్థితప్రజ్ఞు

చట్ట ప్రకారం విచారణ జరిపి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 109 ఫిర్యాదులు

ఫిర్యాదులపై సమగ్ర విచారణ.. న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ హామీ







కర్నూలు క్రైమ్, అక్టోబర్ 05, (సీమకిరణం న్యూస్) : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 109 ఫిర్యాదులు అందాయి. వాటిలో కొన్ని ఫిర్యాదులు ఇలా ఉన్నాయి.

రూ.3 లక్షలు తీసుకుని ఉద్యోగం ఇప్పించలేదని ఫిర్యాదు:

కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కర్నూలుకు చెందిన ఇనాయతుల్లా తన వద్ద నుంచి రూ.3 లక్షలు తీసుకుని మోసం చేశారని కర్నూలు మండలం బి.తాండ్రపాడుకు చెందిన రమేష్ ఫిర్యాదు చేశారు.

బంగారం పేరుతో మోసం చేశారని ఫిర్యాదు...:

కర్నూలు రైల్వే స్టేషన్‌లో బంగారం ఇస్తామని చెప్పి ఇద్దరు వ్యక్తులు తన వద్ద నుంచి రూ.2 లక్షలు తీసుకుని, అనంతరం చిన్న చిన్న ఇత్తడి బిళ్లలు ఇచ్చి మోసం చేశారని నంద్యాల బొమ్మల సత్రానికి చెందిన దయాశంకర్ ఫిర్యాదు చేశారు. సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కుమారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు...:

తన కుమారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కర్నూలు వన్‌టౌన్ సున్నంబట్టి వీధికి చెందిన నాగశేషమ్మ ఫిర్యాదు చేశారు.

ప్లాట్ విషయంలో మోసం చేశారని ఫిర్యాదు...:

ప్లాట్ అమ్మిస్తానని చెప్పిన ఓ బ్రోకర్ అగ్రిమెంట్ పత్రాలపై సంతకాలు చేయించుకుని, డబ్బులు ఇస్తామని చెప్పి మోసం చేశారని కోడుమూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన నడిపి రంగన్న ఫిర్యాదు చేశారు.

బెదిరింపుల నుంచి రక్షణ కల్పించాలని ఫిర్యాదు...:

తనపై, తన కుమారులపై బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తుల నుంచి రక్షణ కల్పించాలని కర్నూలు ఖడక్‌పురాకు చెందిన జలీల్ అహ్మద్ ఫిర్యాదు చేశారు.

నకిలీ పత్రాలతో మోసాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు...:

తాను స్టేట్ రిపోర్టర్‌ననీ, లాయర్‌ననీ, లోన్లు ఇప్పిస్తానని చెప్పుకుంటూ ఎమ్మిగనూరు, డోన్, ఆదోని ప్రాంతాల్లో తిరుగుతూ ఓ వ్యక్తి తన అనుచరులతో కలిసి డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామానికి చెందిన దాసరి మహేష్ ఫిర్యాదు చేశారు. కృష్ణగిరి మండలం కోటారుకొండ, పులిచెర్ల గ్రామ పరిధిలోని తన పొలాన్ని విడిచిపెట్టాలని బెదిరిస్తూ, నకిలీ సర్టిఫికెట్లు, అగ్రిమెంట్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, పార్థసారథి, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి నిరంతర ఉద్యమం

చిత్తూరులో 8వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి







వెల్దుర్తి అక్టోబర్ 5 (సీమకిరణం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ 8వ రాష్ట్ర మహాసభలను అక్టోబర్ 31, నవంబర్ 1 తేదీల్లో చిత్తూరులో నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సోమవారం కర్నూల్ జిల్లా లో నిర్వహించిన కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షురాలు ఎస్. చాందిని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. లలిత, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. మునెప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత12సంవత్సరాలుగా, రాష్ట్ర ప్రభుత్వం గత ఏడు సంవత్సరాలుగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు కనీస వేతనాలు చెల్లించకుండా, గౌరవ వేతనాలను పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. నిత్యావసర సరుకులు, డీజిల్, గ్యాస్, పెట్రోల్ ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో అంగన్వాడీ సిబ్బంది కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, కొందరు ఉద్యోగాలకు రాజీనామాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజా సాధికార సర్వేలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేసినందున, అదే ప్రకారం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నెలకు కనీస వేతనం రూ.32 వేలుగా నిర్ణయించాలని కోరారు. అంగన్వాడీ సిబ్బందికి పెన్షన్, సంక్షేమ పథకాలను పట్టణ, గ్రామీణ ప్రాంతాల తేడా లేకుండాఅందరికీవర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 2023లో నిర్వహించిన సమ్మె సందర్భంగా 2024లో వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. సంబంధిత మంత్రులు, శాఖాధికారులను అనేకసార్లు కలిసి సమస్యలను వివరించినప్పటికీ వేతనాల పెంపుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల వేతనాలను పెంచడంతో పాటు పెన్షన్, సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే అక్టోబర్ 31, నవంబర్ 1 తేదీల్లో చిత్తూరులో జరిగే 8వ రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందించి, సోదర సంఘాలను కలుపుకొని నిరంతర ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

జిల్లా కమిటీలోకి కొత్త సభ్యులు


ఈ సమావేశంలో పత్తికొండ ప్రాజెక్టుకు చెందిన కాంతమ్మను జిల్లా సహాయ కార్యదర్శిగా, మంత్రాలయం ప్రాజెక్టుకు చెందిన రత్నమ్మ, సుశీలమ్మలను జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లా కమిటీలోకి తీసుకున్నారు.సమావేశంలో ఆదోని నుంచి జానకి, ఆస్పరి ప్రాజెక్టు నుంచి నాగమణి, ప్రమీల, తెర్నేకల్ సెక్టార్ నుంచి విజయలక్ష్మి, విమల, వెల్దుర్తి ప్రాజెక్టు నుంచి సంధ్యారాణి, రేణుక, షమీనా తదితర జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఆదోని, ఆలూరు, ఆస్పరి, పత్తికొండ, వెల్దుర్తి ప్రాజెక్టుల నుంచి సుమారు 50 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్..

రెండు జెసిబిలు స్వాధీనం

కర్నూలు మూడవ పట్టణ పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ఘటన

24 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు



కర్నూలు క్రైమ్, అక్టోబర్ 05, (సీమకిరణం న్యూస్) : కర్నూలు 3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన జె సి బిల దొంగతనం కేసులో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగిలించిన రెండు జె సి బిలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా అస్పరి మండలం ములుగుందం గ్రామానికి చెందిన అశ్వల ముత్తయ్యకు చెందిన జె సి బి లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఫిర్యాదు అందింది. ఈ ఘటనపై కర్నూలు 3వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 274/2026, 276/2026 కింద బి ఎన్ ఎస్ సెక్షన్ 307 ప్రకారం కేసులు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు సాంకేతిక ఆధారాలతో పాటు ఇతర సమాచారాన్ని సేకరించి నిందితుడిని గుర్తించినట్లు తెలిపారు. నిందితుడిగా చిన్నబాబు పవన్ కుమార్ ఏ పవన్ (27) ను అరెస్ట్ చేసిన పోలీసులు అతని వద్ద నుంచి రెండు జె సి బిలు, ఒక కత్తి, నకిలీ తాళం చెవి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెండు కేసుల సమాచారాన్ని అందుకున్న 24 గంటల్లోనే కేసును ఛేదించి రెండు జెసిబిలను రికవరీ చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కర్నూలు ఎస్ డి పి ఓ ఆధ్వర్యంలో సిబ్బంది చురుకుగా పనిచేసినట్లు పోలీసులు వెల్లడించారు.

వైద్య విద్యను ఒత్తిడిగా కాకుండా సవాలుగా స్వీకరించండి


ఇష్టంతో చదివితేనే మెరుగైన ఫలితాలు..

మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

విశ్రాంతి, సమతుల్య ఆహారం, వ్యాయామంతో ఒత్తిడిని నియంత్రించాలి


పీజీ వైద్య విద్యార్థులకు ఏఎంఈ, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె. చిట్టి నరసమ్మ


కర్నూలు వైద్యం, అక్టోబర్ 05, (సీమకిరణం న్యూస్): వైద్య విద్యను ఒత్తిడిగా భావించకుండా ఇష్టంతో ఒక సవాలుగా స్వీకరించి ముందుకు సాగాలని ఏఎంఈ, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె. చిట్టి నరసమ్మ పీజీ వైద్య విద్యార్థులకు సూచించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం కర్నూలు మెడికల్ కాలేజీలో అనస్థీషియా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మోర్టాలిటీ సమావేశంలో పీజీ వైద్య విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వైద్య విద్య సవాళ్లతో కూడుకున్నదని, అయితే దానిని ఒత్తిడిగా కాకుండా సానుకూల దృక్పథంతో స్వీకరించాలని సూచించారు. ప్రతి విద్యార్థి తనకు కష్టంగా అనిపించే సబ్జెక్టులను గుర్తించి, వాటిపై ఆసక్తిని పెంచుకుని చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. వైద్య విద్యార్థులు అనవసరమైన ఒత్తిడికి గురికాకుండా మానసిక ప్రశాంతతను కాపాడుకోవాలని సూచించారు. ప్రస్తుతం పలువురిలో విటమిన్-డి, విటమిన్-బి12 లోపాలు కనిపిస్తున్నాయని, ఇవి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. అవసరమైనప్పుడు వైద్యుల సలహాతో సంబంధిత విటమిన్ స్థాయిలను పరీక్షించుకోవడంతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. అవసరమైతే వైద్యుల సూచన మేరకు సప్లిమెంట్లు తీసుకోవాలని తెలిపారు. చదువుతో పాటు తగిన విశ్రాంతి, ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక వ్యాయామం, సానుకూల ఆలోచనా విధానానికి విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా విభాగాధిపతి డా. సుధీర్, ప్రొఫెసర్లు డా. విశాల, డా. రామ్ శివ నాయక్, ఇతర వైద్యులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.



బుడగజంగం కులస్తులకు ఎస్సీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం





వెల్దుర్తి, అక్టోబర్ 05, (సీమకిరణం న్యూస్): వెల్దుర్తి మండల పరిధిలో నివసిస్తున్న బుడగజంగం కులస్తులకు ఎస్సీ వర్గానికి వర్తించే అన్ని సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ప్రయోజనాలను ఎలాంటి అంతరాయం లేకుండా వెంటనే అమలు చేయాలని కోరుతూ బేడ బుడగజంగం సంఘం మండల అధ్యక్షుడు ఈబుతి బాలు ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఈబుతి బాలు మాట్లాడుతూ 2008కు ముందు బుడగజంగం కులస్తులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యాయని, అనంతరం పరిపాలనా కారణాలతో సర్టిఫికెట్ల జారీ నిలిచిపోయిందన్నారు. గత 18 ఏళ్లుగా తమ సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా పోరాటాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. పలు కమిషన్లు, నిపుణుల కమిటీలు విచారణ జరిపి బుడగజంగాలు ఎస్సీ వర్గానికి చెందినవారేనని నివేదికలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సులు పంపిన నేపథ్యంలో, కేంద్ర స్థాయిలో చట్ట సవరణ జరిగే వరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎస్సీలకు అందుతున్న ఉచిత విద్యుత్, ఎస్సీ కార్పొరేషన్ ఆర్థిక సహాయం, రాయితీ రుణాలు తదితర సంక్షేమ పథకాలను బుడగజంగం కులస్తులకు కూడా వర్తింపజేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలంలోని బుడగజంగం కుటుంబాలన్నింటికీ సంక్షేమ పథకాలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పెద్దోడు, మోతే జమ్మన్న, గనమద్దిలేటి, ఈబూతి సన్నీ, మధుసూదన్, రంగన్న, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలి!

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం.. పటిష్ట చర్యలు చేపట్టాలి

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కోడుమూరు, నాగలాపురం పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ







కర్నూలు క్రైమ్, అక్టోబర్ 05, (సీమకిరణం న్యూస్): రాబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం కోడుమూరు, నాగలాపురం పోలీస్ స్టేషన్లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలు, నేరాల నియంత్రణ, ఎన్నికల సన్నద్ధతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలను సందర్శిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే నేరాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను సానుభూతితో విని, వాటిని పరిష్కరించి సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో కోడుమూరు సీఐ తబ్రేజ్, కోడుమూరు ఎస్సై డి.వై. స్వామి, నాగలాపురం ఎస్సై అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు ప్రోత్సాహం సనోవర్ భానుకు రూ.లక్ష చెక్





ప్యాపిలి, అక్టోబర్ 5 (సీమ కిరణం న్యూస్) : ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థిని షేక్ సనోవర్ భాను ప్రతిభకు గుర్తింపుగా రూ.లక్ష ప్రోత్సాహకాన్ని అందుకున్నారు. ప్రస్తుతం కర్నూలులోని సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో బీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఆమె గ్రూప్ టాపర్‌గా నిలిచింది. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ హాల్‌లో ఆదివారం జరిగిన సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల ఫ్రాటర్నిటీ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు చేతుల మీదుగా సనోవర్ భాను రూ.లక్ష చెక్ అందుకున్నారు. ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2022-24 విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసి 933 మార్కులతో ఆర్ట్స్‌లో టాపర్‌గా నిలిచిన భాను, సిల్వర్ సెట్-2024లో మంచి ర్యాంకు సాధించి సిల్వర్ జూబ్లీ కళాశాలలో సీటు పొందారు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్ సాధించడమే తన లక్ష్యమని భాను తెలిపారు. భాను ప్రతిభపై ప్యాపిలి కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

కబడ్డీలో చరణ్ సత్తా



ప్యాపిలి అక్టోబర్ 05(సీమ కిరణం న్యూస్) : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ హెచ్ఈసీ విద్యార్థి ఎం. చరణ్ జిల్లా స్థాయి అండర్-19 కబడ్డీ సెలక్షన్‌లో ప్రతిభ కనబరిచి కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. చిన్నటేకూరు వద్ద అక్టోబర్ 1న జరిగిన సెలక్షన్‌లో చరణ్ పాల్గొని జిల్లా జట్టులో స్థానం సంపాదించాడు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో కర్నూలు జిల్లా తరఫున చరణ్ ప్రాతినిధ్యం వహించనున్నాడు. చరణ్ ఎంపికపై కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అభినందనలు తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, ప్రతిభ కనబరిచే వారికి కళాశాల తరఫున ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు నవీనపాటి, అనంతలక్ష్మి, వెంకటరమణ, ముస్తాక్, మద్దిలేటి, శంకరయ్య, వెంకటేశ్వర్లు, మురళీమోహన్ గౌడ్, సురేష్, మంజునాథ్, వన్నూర్ పాల్గొన్నారు.

అడవులను రక్షిద్దాం-వ న్యప్రాణాలను కాపాడుదాం





డోన్ టౌన్, అక్టోబర్ 04(సీమ కిరణం న్యూస్): అడవులను రక్షిద్దాం వన్యప్రాణులను కాపాడుదామని డోన్ డిప్యూటీ రేంజర్ రవీందర్ నాయక్ పేర్కొన్నారు. వన్నె ప్రాణుల వారోత్సవాలలో భాగంగా పాతపేట ఆదర్శ పాఠశాల నందు అడవులు మరియు వన్యప్రాణులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అడవులు వన్యప్రాణుల ప్రాధాన్యత, వాటి ఆవాసాల ఆవశ్యకతను వివరించారు. వన్యప్రాణులు బ్రతకాలంటే అడవులను సంరక్షించుకోవాలని తెలిపారు. పులి,సింహం, జింక,నెమలి, ఏనుగు, మొదలగు అడవి జంతువుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఓ భారతి,ఎస్ బి ఓ శకుంతల,ఎఫ్ ఎస్ ఓ మౌలాలి,యఫ్ బి ఓ విష్ణు,ఎఫ్ బి ఓ సునీత, మరియు స్టాప్ పాల్గొన్నారు.

కర్నూలు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఎస్పీ

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




కర్నూలు క్రైమ్, అక్టోబర్ 05, (సీమకిరణం న్యూస్): ఎమ్మిగనూరు నూతన డీఎస్పీగా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఏ. శ్రీనివాసులు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీని కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నూతన డీఎస్పీ ఏ. శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు పోలీసు శాఖపై మరింత నమ్మకం కలిగేలా పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించినట్లు సమాచారం.

దేశవ్యాప్తంగా అత్యంత వేగవంతమైన, నమ్మకమైన డెలివరీ సేవలు

కర్నూలు టౌన్ , అక్టోబర్ 05, (సీమకిరణం న్యూస్) : దేశవ్యాప్తంగా అత్యంత వేగవంతమైన, నమ్మకమైన డెలివరీ సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే తమ నిబద్ధతను వేగవంతమైన విస్తరణనే చాటి చెబుతుందని అమెజాన్ ఇండియా ఉపాధ్యక్షులు ఎవ్రి డే ఎఫెన్సియల్స్ హార్న్ గోయల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 120 కి పైగా నగరాల్లో అల్ట్రా ఫాస్ట్ డెలివరీ సేవ అమెజాన్ నౌ అత్యంత వేగంగా చేరుకున్నట్లు ప్రకటించారు. ఈనెల 8 నుంచి ప్రారంభం కానున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ లో వినియోగదారులు అనేక ఉత్పత్తులపై ఆకర్షణీయమైన డీల్స్ పొందవచ్చు అన్నారు. ఎస్బిఐ క్రెడిట్, డెబిట్ కార్డులు, ఈఎంఐ లావాదేవీలపై వినియోగదారులకు 10 శాతం ఇనిస్టంట్ తగ్గింపు లభిస్తుందని చెప్పారు. ప్రైమ్ సభ్యులు 10 శాతం వరకు అదనపు ఆదా పొందే అవకాశం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర విస్తరణలో భాగంగా కర్నూలు, నంద్యాల, ప్రొద్దుటూరు, కడప, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, ధర్మవరం, ఒంగోలు, నరసరావుపేట, తెనాలి, గుంటూరు, నెల్లూరు లోనూ ఉన్నాయని సూచించారు. అత్యంత వేగవంతమైన డెలివరీతో.. విస్తృతమైన ఉత్పత్తుల ఎంపికను అందించేందుకు తాము ఎదురు చూస్తున్నామని అయన వివరించారు.దేశవ్యాప్తంగా వినియోగదారులకు విక్రయితల నుంచి అతిపెద్ద ఉత్పత్తుల ఎంపికను వారికి అవసరమైనప్పుడు అందించేందుకు తమ సంస్థ ప్రత్యేక ఫుల్ ఫిల్ మెంట్ మౌలిక సదుపాయాలను విస్తరిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సమీపంలోని ప్రాంతాల్లో అమెజాన్ నౌ సేవలు తెలుసుకునేందుకు "అమెజాన్. ఇన్" పై భాగంలోని "నౌ" బ్యానర్ పరిశీలిస్తే తెలుస్తుందని ఎవ్రి డే ఎఫెన్సియల్స్ హార్న్ గోయల్ పేర్కొన్నారు.

రోడ్ ట్యాక్స్ చెల్లించని 4 ట్రావెల్స్ బస్సులపై జరిమానా..



డోన్ టౌన్, అక్టోబర్ 05,(సీమ కిరణం న్యూస్): రోడ్ ట్యాక్స్ చెల్లించని 4 ట్రావెల్స్ బస్సులపై 6,18,000 రూపాయలు జరిమాన వేసినట్లు యం వి ఐ క్రాంతి కుమార్ తెలిపారు, స్థానిక యం వి ఐ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం విలేకర్ల సమావేశంలో యం వి ఐ క్రాంతి కుమార్ మాట్లడుతూ హైవే 44 జాతీయ రహదారి లో 4,5 తేదీలలో రాత్రి నుండి తెల్లవజామున వరకు ప్రత్యేక తనిఖీలు చేశామని, అందులో 4 ట్రావెల్స్ బస్సులు హైదరాబాద్ నుంచి కేరళ, లిఖిం పూర్ నుండి బెంగళూరు, గోరంట్ల నుండి హైదరాబాద్, హైద్రాబాద్ నుండి బెంగళూరు వెళ్లే ట్రావెల్ బస్సులను రోడ్ ట్యాక్స్ చెల్లించని గా గుర్తించి ఆ బస్సు మీద కేసు నమోదు చేసి , 4 బస్సు ల మొత్తం 6,18,000 రూపాయలు జరిమానా విధించారని యం వి ఐ క్రాంతి కుమార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు


హైదరాబాద్ సంస్థాన సమరయోధుడు



'వందేహం, మదురుం, శాంతం కాషాయాంబర శోభితం స్వాతంత్ర్యసరోల్లాసం రామానం దాఖ నాయకం' అని కళాప్రపూర్ణ డాక్టర్ దాశరథి అన్నారు. ఆయన చెప్పినట్టు.. హైదరాబాద్ స్టేట్ ప్రజలకు రాచరికం నుంచి విలీనం విముక్తి కలిగించిన వ్యక్తి స్వామి రామానంద తీర్థ.బ్రిటిష్ ప్రభుత్వం 1947, ఆగస్టు 15న భారతదేశానికి స్వాతం త్ర్యం ప్రకటించింది. అయితే, హైదరాబాద్ సంస్థానం మాత్రం భారతదేశంలో కలవడానికి నిరాకరించింది. అప్పుడు హైదరాబాద్ సంస్థానాన్ని అసఫ్ జాహీ వంశపు 7వ రాజైన 'మీర్ ఉస్మాన్ అలీఖాన్' పరిపాలిస్తున్న రోజులు. యావత్ భారతంలో తమ అధికారాన్ని వదులుకొని బ్రిటిష్ ప్రభుత్వం నిష్క్రమిస్తుండగా,అఖండ దేశంలోని చిన్న భాగంలో ఫ్యూడల్ నిరంకుశ పాలన ఉండటం చూడలేమని స్వామి రామానంద తీర్థ హెచ్చరించారు. అంతేకాదు, 1946, జూలై 3న 'భారతదేశంలో రాజకీయ విప్లవం వస్తున్న తరుణంలో హైదరాబాద్ సంస్థానం దీని నుంచి తప్పుకోజాలదు' అంటూ ప్రభుత్వానికి ధిక్కార స్వరం వినిపించారు. స్వామిజీ ఇచ్చిన ఈ నినాదానికి ప్రభావితులైన అనేకమంది యువతీయువకులు 'వందేమాతరం' అంటూ హైదరాబాద్ సంస్థాన విలీన/ విమోచన సంగ్రామంలో దూకారు.సంస్థానంలో నానాటికీ విషమించిపోతున్న పరిస్థితుల నుంచి కవులు, కళాకారులు, సామాన్యులు, మహిళలు, సమస్త ప్రజలకు విముక్తి కలిగించే ఏకైక ఆశాదీపం స్వామి రామానంద తీర్థ. ఆయన శిష్యరికంలో జాతీయ ఉద్యమ ప్రభావం వల్ల మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో పాటు ఇతర ప్రముఖులు 'వందేమాతరం' అంటూ నినదించారు. ఈ ఉద్యమం ఔరంగాబాద్, వరంగల్, గుల్బర్గా, నాందేడ్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ మార్మోగింది. సంస్థానంలో ప్రతి తాలూకాలో, పట్టణంలో సత్యాగ్రహాలు పుంజుకున్నాయి. జాతీయ పతాకం ఎగురవేసినందుకు పద్మజానాయుడిని అరెస్టు చేశారు.దేశభక్తుడు పండిట్ నరేంద్ర, బూర్గుల రామకృష్ణారావు, జి.రామాచారి, గణపతిరావు, జ్ఞానకుమారి హెగ్డే, వందేమాతరం రామచంద్రరావు, కాటం లక్ష్మీనారాయణ, వట్టికోట ఆళ్వారు, బిర్దీచంద్ చౌదరీ, జీఎస్ మెల్కొటే, కాళోజీ నారాయణరావు, ఎం.ఎస్ రాజలింగం, దామోదర్ పాంగ్రేకర్, డి.బిందూ, జమలాపురం కేశవరావు, కొండా లక్ష్మణ్‌బాపూజీ లాంటి అనేకమంది నాయకులను జైళ్లలో బంధించారు. 1947 ఆగస్టు 7న త్రివర్ణ పతాకాన్ని చేతబూని, 'ఇండియా యూనియన్‌లో హైదరాబాద్ కలవాల'ంటూ సుల్తాన్ బజార్‌లో సత్యాగ్రహం ప్రారంభించడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి వరంగల్ జైలుకు పంపారు. సుప్రసిద్ధ కవి దాశరథి , ఇటికాల మధుసూదన్‌రావు లాంటివారితో జైళ్లను నింపేశారు.ఈ నేపథ్యంలో స్వామిజీ ఢిల్లీకి వెళ్లి సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్, నెహ్రూలను కలిశారు. హైదరాబాద్ సంస్థాన స్థితిగతులను, ఖాసీం రజ్వీ జరుపుతున్న దురాగతాలను వారిముందు ఏకరువు పెట్టారు. రజాకార్ల నిషేధానికి శాంతిభద్రతల దృష్ట్యా బొల్లారంలో భారత సైన్యాన్ని దించుతామని 1948 ఆగస్టు 31న అప్పటి ఇండియా గవర్నర్ జనరల్ సి.రాజగోపాలాచారి తెలిపారు.1948 సెప్టెంబర్ 13 తెల్లవారుజామున భారత ప్రభుత్వ సైన్యాలు హైదరాబాద్ సంస్థానంలో ప్రవేశించాయి. కమాండింగ్ ఇన్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ మహారాజా, రాజేందర్ సింహాబీ నేతృత్వంలో భారత సైన్యం షోలాపూర్ నుంచి, రెండవ దళం విజయవాడ నుంచి మూడవ దళం అహ్మద్‌నగర్ నుంచి మూకుమ్మడిగా చుట్టుముట్టడంతో హైదరాబాద్ స్టేట్ ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.ఈ నేపథ్యంలో సుల్తాన్‌బజార్‌లో తన నివాసం వద్ద ప్రజలను ఉద్దేశించి స్వామిజీ ప్రసంగించారు. 'ఇది చరిత్రాత్మక పోరాటం, చెప్పలేని బాధలను అనుభవించిన మనం ఎన్నో అగ్ని పరీక్షలను ఎదుర్కొని ఘన విజయం సాధించాం. ఈ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వేలాదిమంది ప్రజలకు కార్యకర్తలకు, కర్షకులకు, కార్మికులకు, విద్యార్థులకు, మహిళామణులకు ఇదే నా అశ్రుతర్పణం' అని భావోద్వేగానికి గురయ్యారు.1948, సెప్టెంబర్ 17న నిజాం నవాబ్ హైదరాబాద్ రేడియో స్టేషన్ నుంచి ప్రసంగిస్తూ భారత యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానం బేషరతుగా విలీనమైందని ప్రకటించారు. 1972 జనవరి 22న స్వామిజీ శివైక్యం చెందారు. ఆ తర్వాత ఆయన అనుంగు శిష్యుడు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు స్వామిజీ సంస్మరణార్థం 'స్వామి రామానంద తీర్థ మెమోరియల్' సంస్థను బేగంపేటలో స్థాపించారు. ఇక్కడే 'స్వామిజీ సమాధి' ఉండటం గమనార్హం.

పంజరంలో చిలుక

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు కావడంతో మద్యం పాలసీ కేసులో ఒక అంకం పూర్తయింది. బెయిల్‌పై వాదనల సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు కేంద్ర దర్యాప్తు సంస్థలకు, ముఖ్యంగా సీబీఐకి చెంపపెట్టు లాంటివని చెప్పాలి. 'బెయిల్ ఇవ్వడం సర్వదా వాంఛనీయం. కానీ, జైలు అనేది అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే వర్తింపజేయాలి. పంజరంలో ఉన్న పెంపుడు చిలకలా ప్రవర్తించవద్దు.ఆ ముద్రను చెరిపేసుకోవాల్సిన బాధ్యత సీబీఐ మీదే ఉన్నద'ని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడటమే అందుకు కారణం. ఈ మందలింపుల నేపథ్యంలో సీబీఐ ఏమైనా నేర్చుకుంటుందా? అనేది సందేహాస్పదమే. ఎందుకంటే, పెంపుడు చిలుక పంజరం నుంచి తనంతట తానుగా బయటకు వచ్చి స్వేచ్ఛగా ఎగరలేదు. అది ఎగరాలంటే దాన్ని పంజరంలో బంధించినవాళ్లు మొదట మారాలి. అప్పుడే బంధనాలను తెంపుకొని తనదైన వాస్తవ కర్తవ్యం దిశగా చిలుక ఎగురగలుగుతుంది.ఒకప్పుడు జాతీయ దర్యాప్తు సంస్థలంటే వెన్నులో వణుకు పుట్టేది. అవి రంగంలోకి దిగాయంటే నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేవి. ఎందుకంటే, ఎలాంటి లాలూచీ లేకుండా, రాజీపడకుండా అవి దర్యాప్తు జరుపుతాయని గట్టి నమ్మకం. ఇదంతా గత చరిత్ర. రానురాను వాటి పరిస్థితి దిగజారుతూ వస్తున్నది. ఈ దిగజారుడు కాంగ్రెస్ హయాంలోనే మొదలైంది. సుప్రీంకోర్టు ప్రస్తావించినట్టుగా సుకుమారమైన చిలుకలా కాకుండా, మెడలో గొలుసు ఉన్న పెంపుడు కుక్కలా వ్యవహరించేవని కేంద్ర దర్యాప్తు సంస్థలు అప్పట్లోనే తీవ్రమైన విమర్శలు ఎదుర్కొన్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా ఉపయోగించడం వల్ల వాటి ప్రతిష్ట కొంతమేరకు మసకబారగా.. బీజేపీ నేతృత్వంలోని మోదీ సర్కార్ ఇష్టారాజ్యంగా ఉపయోగిస్తున్న తీరుతో అది మరింతగా భ్రష్టుపట్టింది. అన్ని కేసులు అదే తరహాలో జరుగుతున్నాయని చెప్పలేం కానీ, రాజకీయ కేసుల విషయంలో మాత్రం దర్యాప్తు సంస్థల తీరు వివాదాస్పదమవుతూనే ఉన్నది. ఇది ఎవరూ కాదనలేని వాస్తవం. సుప్రీంకోర్టు అక్షింతలతో ఈ విషయం మరో మారు స్పష్టమైంది.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సీబీఐ వ్యవహరించిన తీరు మొదటినుంచీ సందేహాస్పదమే. నెలల తరబడి ఈడీ కేసు నడుస్తుంటే చూస్తూ కూర్చున్న సీబీఐ.. ఆ కేసులో బెయిల్ లభించగానే ఉన్నపళంగా ఆయనపై కేసు దాఖలు చేయడం గమనార్హం. విపక్ష నేతలపై సీబీఐ, ఈడీలను ప్రయోగించడం, వారు బీజేపీకి వత్తాసు పలకగానే కేసుల నుంచి విముక్తి కల్పించడం ఈ మధ్య పరిపాటిగా మారింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ఉదంతం అందుకు చక్కటి ఉదాహరణ.సుప్రీం వ్యాఖ్యల తర్వాతైనా దర్యాప్తు సంస్థల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉన్నది. అంతేకాదు, నిగ్గుతేలే కేసుల సంఖ్య కూడా పెరగాలి. అందుకు మొదటగా దర్యాప్తు సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించాలి. అలా జరగాలంటే ముందుగా వాటిని కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో నుంచి బయటపడేయాలి. ఆమూలాగ్రం పారదర్శకత తేవాలి. పూర్తిస్థాయి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలి. వాటి నియంత్రణను పూర్తిగా పార్లమెంటరీ కమిటీకి అప్పగించాలి. ఇలాంటి విప్లవాత్మక మార్పులు జరిగితే తప్ప కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరు మెరుగుపడదు. అయితే బీజేపీ నేతృత్వంలోని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ హయాంలో అది జరుగుతుందని ఆశించడం అత్యాశే.




నైట్ షిఫ్ట్‌కు మహిళలను వద్దనలేం: సుప్రీంకోర్టు



నైట్ షిఫ్ట్‌లో పనిచేసే మహిళలను అడ్డుకోలేమని సుప్రీంకోర్టు తెలిపింది. రాత్రి పూట పని చేయకూడదని వాళ్లకు చెప్పలేమని కోర్టు స్పష్టం చేసింది. నైట్ షిఫ్ట్‌ల నుంచి మహిళా డాక్టర్లకు విముక్తి కల్పిస్తూ బెంగాల్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. మహిళలకు మినహాయింపులు అవసరం లేదని, వాళ్లకు కేవలం సమాన అవకాశాలు కావాలని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఘటనపై నమోదు అయిన సుమోటో కేసు విచారణ సమయంలో కోర్టు పేర్కొన్నది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసులో తీర్పునిచ్చింది. జస్టిస్ జేబీ పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. మహిళ భద్రత దృష్ట్యా.. మహిళా డాక్టర్లు రాత్రిపూట పనిచేయ వద్దు అని కోర్టులో కేసు దాఖలైంది.రాత్రిపూట పనిచేయవద్దు అని మహిళలకు ఎలా చెబుతాం, వాళ్లకు మినహాయింపులు కాదు, సమాన అవకాశాలు కావాలి, అన్ని పరిస్థితుల్లోనూ పనిచేసేందుకు మహిళా డాక్టర్లు ఆసక్తిగా ఉన్నారని, వాళ్లు కచ్చితంగా అన్ని పరిస్థితుల్లో పనిచేయాలని, బెంగాల్ సర్కారు తమ నిర్ణయాన్ని సరి చేసుకోవాలని, 12 గంటల షిఫ్ట్‌ను దాటేసి మహిళలు పనిచేయరాదు అని చెప్పలేమని, సైనిక దళాల్లో రాత్రి పూట పనిచేసే మహిళలు ఉన్నారని ధర్మాసనం తెలిపింది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం మహిళా డాక్టర్లకు రక్షణ ఇచ్చేందుకు వెనుకాడితే, అప్పుడు కేంద్ర ప్రభుత్వం వాళ్లకు రక్షణ ఇస్తుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు.నైట్ షిఫ్ట్ విషయంలో సవరణ చేస్తూ కొత్త నోటిఫికేషన్ జారీ చేస్తామని బెంగాల్ సర్కారు తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తెలిపారు.

పోరు తెలంగాణ వీర కవి 'మేర మల్లేశం'

సిద్ధాంత నిబద్ధత, నిలువెల్ల నిజాయితీ, బతుకంతా త్యాగనిరతి, పేదరికానికి ఎదురీత.. ఈ లక్షణాలన్నీ ఒకే వ్యక్తిలో పోటెత్తాయంటే ఆ జీవితం ఎంత కల్లోలమవుతుందో ఊహించవచ్చు. ఈ ఆటుపోట్లను ఎదుర్కొంటూ సమసమాజం కోసం కమ్యూనిస్టు కార్యకర్తగా, ప్రజాకవి గాయకుడిగా బతుకుబండి లాగినవాడు మేర మల్లేశం. తన కార్యక్షేత్రం కరీంనగర్ దగ్గరి హుస్నాబాద్ ప్రాంతానికే పరిమితమైనందు వల్ల మల్లేశం పోరాట జీవితం, పాటలు బయటి ప్రాంతానికి తెలిసిరాలేదు. ఆచరణలో సిద్ధాంత పొంతన కోల్పోతున్న కమ్యూనిస్టులతో ఆయనకు ఏర్పడిన వివాదాల వల్ల కూడా మల్లేశం ఘనత ఎవరికీ పట్టనిదైంది. హుస్నాబాద్ ప్రాంతంలో తొలి కమ్యూనిస్టుగా దొరతనాన్ని ఎదిరించిన చరిత్ర ఆయనది. ఆ ప్రాంతం నుంచి వచ్చిన సీపీఐ నేతలందరూ ఆయన వెనుక నడిచినవారే.ఆయన పాటలకు గొంతు కలిపినవారే. నెహ్రూ పాలనకు వంతపాడుతూ, ఆశయాన్ని వదిలేసిన కమ్యూనిస్టుల తీరు నచ్చక మల్లేశం పార్టీకి దూరమవుతూ ఒంటరిగానే పీడిత జనానికి బాసటగా నిలుస్తూ తన బతుకును సాగించాడు.'మేర మల్లేశం' జీవితకాలం 1924-1997. హుస్నాబాద్ దగ్గరి అక్కన్నపేట ఆయన స్వగ్రామం. ఊర్లో బట్టలు కుడుతూ బతుకుతున్న తన తండ్రి భూస్వామితో తలెత్తిన గొడవ వల్ల ప్రాణ భయంతో ఊరు వదిలి, మహారాష్ట్రకు వెళ్తే, మల్లేశం హైదరాబాద్‌కు వచ్చాడు. ఒక టైలరింగ్ కంపెనీలో పనికి కుదిరిన ఆయనకు ఆర్యసమాజ్, భారత కమ్యూనిస్టు పార్టీ పరిచయమయ్యాయి. కమ్యూనిస్టు సిద్ధాంతానికి, పోరాటాలకు ఆకర్షితుడై పార్టీలో చేరిన మల్లేశం నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో భాగమయ్యాడు. పోరాట పాటలు తోడయ్యాయి. నిజాం పాలనపై వ్యతిరేకంగా పాటలు ఆశువుగా పాడేవాడు. హుస్నాబాద్ ప్రాంతంలో ఉద్యమ వ్యాప్తి కోసం తన వెరపులేని ప్రసంగాలతో, ఆకట్టుకొనే పాటలతో జనాన్ని ఏకం చేశాడు. పార్టీ అందతో దొరతనపు దౌర్జన్యాన్ని తన పాటలతో ఎండగట్టాడు.పార్టీ కార్యక్రమాల్లో భాగంగా 1947, సెప్టెంబర్‌లో ఊర్లలో జాతీయ జెండాలను ఎగురవేయడం, ప్రజల వద్ద ఉన్న తుపాకులను పార్టీకి అందజేయడం లాంటివి జరిగాయి. వెల్దండ ప్రాంతంలో ఈ పనుల్లో ఉన్న మేర మల్లేశంను స్థానిక గ్రామాధికారులు నిజాం పోలీసులకు పట్టించారు. అలా డిసెంబర్, 1947 నుంచి జనవరి 1951 దాకా మల్లేశం జైలు జీవితం గడిపారు. ఆ నాటి జైళ్లలో పోలీసులు కమ్యూనిస్టులను ఎంత హీనంగా చూసేవారో, ఎలా హింసించేవారో మల్లేశం స్వీయ చరిత్రలో అనుభవపూర్వకంగా ఉన్నది. 'రజాకార్లు మమ్ముల్ని పెట్టని హింస లేదు. కొట్టుడు, తన్నుడు, తుపాకులతో గుద్దుడు, మీసాలను పట్టుకార్లతో పీకుడు, ముఖం మీద కాండ్రించి ఊంచుడు, నీళ్లడిగితే నోట్లే ఉచ్చ పోసుడు' చేసేవారని రాసుకున్నారు. ఈ కాలంలో మల్లేశం జనగామ, హైదరాబాద్, ఔరంగాబాద్, జాల్నా జైళ్లలో గడిపాడు.జైలు నుంచి విడుదలయ్యాక ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థుల గెలుపు కోసం ఆయన ఊరూరా తిరిగి ప్రసంగాలు, పాటలతో ప్రచారం చేశారు. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని పార్టీ పొగుడుతున్న తీరును నిరసిస్తూ జాప లక్ష్మారెడ్డితో కలిసి విమర్శ పెట్టారు. నాయకుల సమాధానంతో సంతృప్తి చెందక బయటికి వచ్చాడు. అప్పటినుంచి ఏ పార్టీలో చేరలేదు. తనదైన రీతిలో కాలక్రమంగా వచ్చిన అన్ని ఉద్యమాల్లో తన వంతు పాత్ర పోషించాడు. భార్య అరుణ కూడా ఆయన భావజాలాన్ని అనుసరించేదే. పూర్తి అనుకూలవతి. కుటుంబ పోషణ భారమంతా అరుణనే చూసేది. వారికి 8 మంది పిల్లలు. ఖర్చులకు డబ్బు సరిపోక పిల్లలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇల్లు గడవడమే కష్టమై, ఎవరి చదువులు సరిగా సాగలేదు. సంపాదన కోసం మల్లేశం వ్యవసాయం, వ్యాపారం చేసినా నష్టమే మిగిలింది. తనలోని నిజాయితీ, నిబద్ధతలను వదులుకోలేక మల్లేశం ఈ కష్టాలను అనుభవించాడు.1970లో స్వాతంత్ర్య సమరయోధుల పింఛన్‌కై మిత్రుల ఒత్తిడితో దరఖాస్తు చేసుకున్నాడు. రైలు చార్జీలు లేక ఢిల్లీకి వెళ్లలేదు. తామ్రపత్రం కలెక్టర్ ఆఫీసుకు వచ్చింది. నెల నెలా రూ.200 వచ్చేవి. ఆ సొమ్ము కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చింది. తొలి తెలంగాణ రాష్ట్రోద్యమానికి కమ్యూనిస్టులు మద్దతు ఇవ్వకున్నా తాను మాత్రం తెలంగాణ వైపు నిలిచాడు. 1980 తర్వాత విప్లవ రాజకీయాల వైపు మొగ్గడంతో మళ్లీ పోలీసులతో చిక్కులు తప్పలేదు. 1996లో ప్రముఖ రచయిత మలయశ్రీ సారథ్యంలో మల్లేశం దంపతులకు సత్కారం జరిగింది. గుండెలోని రెండు కవాటాలు దెబ్బ తినడంతో మల్లేశం 1997, ఆగస్టు 19న కన్నుమూశాడు. ఆయన అంతిమయాత్రకు తెలిసిన ఊర్లన్నీ కదిలివచ్చాయి. అంతకపేటలో సీపీఐ ఆయన స్మారకస్థూపం ఏర్పాటు నిర్మించింది.ఇంతకాలం విస్మృతికి గురైన ఆయన పోరు చరిత, పాటల ఘనత ఇటీవల వెలువడ్డ 'మేర మల్లేశం-స్వీయ చరిత్ర-పోరాట పాటలు' అనే పుస్తకంతో వెలుగుచూశాయి. సుమారు నలభై ఏండ్ల కిందట కవి అన్నవరం దేవేందర్ స్వయంగా మల్లేశంను కలిసి మాట్లాడి, చర్చించి, సేకరించిన సమాచారానికి పుస్తక రూపమిది.1997లో దేవేందర్ సంపాదకత్వంలో 'మేర మల్లేశం %-% పోరాట పాటలు' అనే చిన్న పుస్తకం వచ్చింది. అందులో మల్లేశం రాసిన వాటిలో



లభ్యమైన 31 పాటలున్నాయి. అందులో చాలామట్టుకు స్థానిక దొరల ఆగడాలను ఎదిరిస్తూ రాసినవే. ప్రస్తుత పుస్తకానికి కె.ముత్యం సంపాదకుడు. పరిశోధకుడిగా అన్నవరం అందించిన సమాచారంతో తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లేశం పాత్రను ముత్యం ఎంతో క్రమబద్ధంగా వివరించారు. ఈ పుస్తకంలో స్వయంగా మల్లేశం రాసుకొని అన్నవరం దేవేందర్‌కు ఇచ్చిన 15 పేజీల స్వీయ చరిత్ర ఉన్నది. సుమారు యాభై ఏళ్ల మల్లేశం ప్రజా జీవితంపై కె.ముత్యం రాసిన విపుల వ్యాఖ్యానం ఉన్నది. అనుబంధంగా 'మేర మల్లేశం పోరాట పాటలు' ఉంది. తెలంగాణ మేరు సంఘం తరఫున కొత్తకోట కరుణాకర్‌రావు దీనికి ప్రచురణకర్తగా ఉన్నారు. ఇలా వీరి కృషిఫలితంగా ఒక విస్మృత తెలంగాణ పోరు బిడ్డకు చరిత్రలో చోటు లభిస్తున్నది.

మన తెలుగు గొప్పతనం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న 18 కోట్ల మంది ప్రజలు మాట్లాడే భాష 'తెలుగు'. మన దేశంలో హిందీతర్వాత ఎక్కువగా మాట్లాడే రెండవ భాష కూడా మన తెలుగే. ఈ మధ్య బ్యాంకాక్‌లో జరిగిన అంతర్జాతీయ లిపి సదస్సులో కొరియా భాష తర్వాత రెండవ అంతర్జాతీయ లిపిగా తెలుగునే సమర్థించారు. అంత చక్కని అజంత భాష మనది. అమర భావాల అమృత భాష మన తెలుగు నుడి.ఇక తెలుగు నుడి చరిత్ర గురించి చెప్పుకొంటే.. ఇది క్రీస్తుకు ముందు దాదాపు 3000 ఏండ్ల కిందటనే తొలి అడుగులు వేసిన ద్రవిడ భాష అని చెప్పవచ్చు. అంటే, ఆదిమ ద్రవిడ భాషల చరిత్ర క్రీస్తుపూర్వమే కొన్ని శతాబ్దాల ముందున్నది.ప్రపంచంలో అన్ని భాషల కన్నా పాత భాషగా పాత సుమేర్ భాషను ఎక్కువమంది అంగీకరించారు. తర్వాత పాత ఈజిప్ట్, హిబ్రూ, గ్రీకు, పాత చైనా, కొరియా భాషలు పాతవిగా గుర్తించారు. మన తెలుగు ద్రవిడ భాషా కుటుంబానికి చెందినది. సంస్కృతం, ఉర్దూ, ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలు ఇండో ఆర్యన్ భాషా కుటుంబానికి చెందినవి. అంటే, ఇండో యూరప్ కుటుంబానికి చెందినవి. మరి మన ద్రవిడ భాషలైన తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, తులు, కొడగు, కుడుక్, గోండి, గదబ మొదలైనవి ద్రవిడ భాష కుటుంబానికి చెందినవి. ఇక కొందరున్నట్టుగా జనని సంస్కృతంబు సకల భాషలకు అన్న మాట తప్పని ఎందరో సాహితీవేత్తల వాదన. నిజమే. తెలుగు, తదితర ద్రవిడ భాషలకు, సంస్కృతానికి సంబంధమే లేదంటారు. ఇక ఇతర భాషలు చూస్తే హిందీ సంస్కృతం, ప్రాకృతం, ఉర్దూ, బెంగాలీ, పంజాబీ, అస్సామీ, గుజరాతీ, ఒరియా, మరాఠీ, కశ్మీరీ, కొంకణి, నేపాలీ, ఈ భాషలన్నీ ఇండో ఆర్యన్ భాష కుటుంబానికి చెందినవి.ద్రవిడ భాషల్లో మొదటగా విడివడిన భాష తెలుగు. ఆ తర్వాత తమిళం, కన్నడం, మలయాళం విడిపోయాయి. ప్రపంచంలో దాదాపు 6000 భాషలున్నాయి. వాటిలో సొంత లిపి కలిగి ఉన్న భాషలు దాదాపు 400 లోపు. భారతీయ భాషా కుటుంబాల్లో ముఖ్యమైనవి రెండు భాషా కుటుంబాలు. ఒకటి, ఇండో ఆర్యన్ భాషా కుటుంబం. రెండవది, ద్రవిడ భాషా కుటుంబం. ఇండో ఆర్యన్ భాషలకు చెందినవి ఉత్తర భారతీయ భాషలు. వాటిని ఉత్తర భారతీయ ఆర్య భాషలని కూడా అంటారు. ద్రవిడ కుటుంబానికి చెందిన భాషలు దక్షిణ భారతీయ భాషలు%% వీటిని ద్రవిడ భాషలంటారు.ప్రపంచంలో ఉన్న భాషల్లో ఎక్కువ ధాతువులు ఉన్న భాష మన తెలుగే. క్రియా ధాతువులు తమిళంలో 450, హిందీలో 350, సంస్కృతంలో 1400 ఉంటాయి. మరి, మన భాషలో ఎన్నో తెలుసా? తెలుగు భాషలో 1800 ధాతువులున్నాయి.



అంత గొప్ప భాష మనది. ధాతుక్రియలు అంటే.. 'కోయు, మూయు, వ్రాయు, వచ్చు, పోవు, కూరు, వండు, నేయు, తెచ్చు, ఇచ్చు'.. ఇలా.. ఉదాహరణకు 'చేయు' అనే మూల క్రియనే తీసుకుంటే ఆ మూల ధాతువు నుంచి ఎన్నో పదాలను పుట్టించవచ్చు. అవి.. 'చేత, చేనేత, చేయగల, చేసి, చేసిన, చేయుచున్న, %%' ఇలా వేల పదాలు పుట్టించుకోవచ్చు. ఈ సౌలభ్యం ఇతర భాషా నుడులలో ఇంతగా లేదు. మన తెలుగు అజంత భాష కాబట్టి, ప్రతి పదం చివర అచ్చు ఉచ్చారణతో మాట అంతమవుతుంది.ఉదాహరణకు 'అందరూ..' దీనిలో చివరి అక్షరం. ఇలాగే అన్ని మాటల చివర అచ్చు ఉచ్చారణతో ఉంటుంది. ఇలాంటి ఉచ్చారణ లాటిన్ ఇటాలియన్ భాషకు కూడా ఉన్నది. అందుకే, ఈ భాష కూడా అజంత భాష కాబట్టి తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అన్నారు.తెలుగు వినడానికి, అనడానికి అందమైన ఒంపు సొంపుల భాష . తేట తేనెల భాష. సంగీతానికి అనువైన భాష. అమృత నుడుల పాలధారలో పంచదార కలిసిన భాష. మన అమ్మ నుడి తెలుగు నుడి. మన భాషలో ఏది పలుకుతామో అదే రాస్తాం. కానీ, కొన్ని భాషల్లో అలా ఉండదు. మచ్చుకు ఇంగ్లీష్ తీసుకున్నట్టయితే 'కామ్ ఇక్కడ ను పలకం, అలాగే బుట్ కావాలి, కానీ బట్ అని పలుకుతారు. తెలుగులో అలా కాదు. ఎన్ని వ్రాలు పలుకుతామో, అన్ని అక్షరాలే చాలు. మచ్చుకు అమ్మ అనే మాట ఉంటే.. అంమ్మ రెండు అక్షరాలు. అదే ఇంగ్లీషులో మదర్ అంటే మందర్=3 వ్రాలు. కానీ ఇంగ్లీష్‌లో ఆరు అక్షరాలు కావాలి. చూశారా మన తెలుగు గొప్పదనం. అందులో ఉన్న సౌందర్యం, సౌలభ్యం. కనుక భాషాపరంగా భారతదేశంలో అన్ని భాషల కన్నా మన తెలుగే గొప్ప. కాబట్టే, కన్నడ ప్రభువైన శ్రీకృష్ణదేవరాయల వారు 'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్నారు. ఇది నూటికి నూరుపాళ్లు నిజం. ఇతర భాషల వారు మన భాషను గొప్పగా కీర్తిస్తుంటే, మనం మాత్రం తెలుగు వారమై ఉండి, డాలర్ల వ్యామోహంలో పడి పరభాష, పరుల సంస్కృతిలో కూరుకుపోతున్నాం. కన్న తల్లిని 'అమ్మా' అని పిలవడానికి సిగ్గుపడుతున్నాం. అమ్మను 'మమ్మీ' చేసి ఆనందిస్తున్నాం. ఇందుకు నవ్వుకోవాలో, ఏడ్వాలో అర్థం కాని పరిస్థితి.మన ప్రజల కట్టూ బొట్టు ఎలా ఉండేది? ఆంగ్లేయులు ప్రవేశించి వారి భాషను, వారి సంస్కృతిని మనపై రుద్దారు. దీంతో మనకు తెలియకుండానే వాళ్ల సంస్కృతీ సంప్రదాయాలు మన జీవితంలోకి వచ్చి చేరాయి. అంటే ఒక భాష నశిస్తే, ఆ భాష మాట్లాడే ప్రజల సంస్కృతి కూడా నాశనమవుతుంది. అందుకే.. 'ఒక జాతి సంస్కృతిని నాశనం చేయాలంటే, మొదటగా వారి మాతృభాషను నాశనం చేస్తే చాలు' అని 'మెకాలే' అన్నారు.ఇకనైనా మనం ఇతర భాషల్లోని మాటలకు తెలుగులో అందరికీ అర్థమయ్యే మన జనవాడుక అచ్చ తెలుగు మాటలను పొం దిక చేసుకుందాం. అలా చే యరు, ఎందుకంటే వాళ్లకు తెలుగంటే దేశ్యమని, గ్రామ్యమని, హీన భాషని, లేకి భాషగా భావిస్తారు. అందుకే, అనువాదాలన్నీ సంస్కృత మిళితాంధ్ర భాషనే వాడారు. అందుకే, మేధావులంతా, గత మహానుభావులంతా తెలుగును చిన్నచూపు చూసి, వేల్పునుడికి పెద్దపీట వేశారు. ఇలా నేననడం చాలామంది సం స్కృతవాదులకు నాపై చాలా కోపం వస్తుందేమో.. అయినా, నిజాన్ని నిక్కచ్చిగా చెప్పుకోక తప్పదు.సంస్కృతం మనపై రుద్దడం వల్ల మన తెలుగుకు ఈ సంకర గతి పట్టింది. ఇది అందరూ మనస్ఫూర్తిగా అంగీకరించవలసిన నగ్న సత్యం. ఇది మన తెలుగుకున్న పెద్ద ఇబ్బంది. ఇది మనం గ్రహించకపోవడమే మనం చేసే పెద్ద తప్పు.దేవుని గుడిలో ప్రార్థనలు తమిళంలో, సంస్కృతంలోనూ ఉంటాయి. కానీ తెలుగులో ఉండవు. దేవుళ్లకు తమిళం, సంస్కృతం భాషలు అర్థమైనప్పుడు తెలుగు ఎందుకు అర్థం కాదు? మనం తెలుగులో ప్రార్థనలు ఎందుకు చేయకూడదు? ఇలా చెప్పుకొంటూ పోతే అనేక శ్లోకాలు, ప్రార్థన గీతాలు, మేలుకొలుపులు, సుప్రభాతాలు అన్ని అర్థం కాని సంస్కృతంలోనే ఉంటాయి. వాటిని ఎందుకు అచ్చ తెలుగులోకి అనువదించకూడదు? అందరికీ అర్థమయ్యే రీతిలో చేయవచ్చు కదా? ఒకసారి ఈ దిశగా ఎందుకు ఆలోచించకూడదు?అచ్చమైన తెలుగు కోసం ఎందరో మహానుభావులు కృషిచేశారు, వారిలో ముఖ్యంగా గిడుగు రామ్మూర్తి, గురజాడ, వీరేశలింగం పంతులు, ఆదిభట్ల నారాయణదాసు, చిలుకూరి నారాయణరావు, నారు నాగనార్యులు, శ్రీపాద కృష్ణమూర్తి, మారేపల్లి రామచంద్ర కవి, కాళోజీ.. ఇలా ఎందరో మహానుభావుల గురించి చెప్పుకోవచ్చు. కాబట్టి ఇకపై తెలుగు అభిమానులందర